



# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

బుధవారం 24 సెప్టెంబర్ 2025


## 75 ఏళ్లుగా గొల్లపల్లి గ్రామానికి ఎస్సీ

# సర్పంచ్ దూరమే!



### రిజర్వేషన్ అందని ద్రాక్షగానే మిగిలింది

**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు కొండాపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఒక్కసారి కూడా ఎస్సీ రిజర్వేషన్ సర్పంచ్ పదవి రాకపోవడం ఎస్సీ సామాజిక వర్గానికి కలగానే మిగిలిపోయింది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు చేయడంలో రాజకీయ జోక్యం, నాయకుల పలుకుబడే అడ్డంకిగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ లేకపోవడం రిజర్వేషన్లపై ప్రశ్నార్థకం

మిగతా 2 లో..

## కార్మికుల జీతాలు చెల్లించలేదని..

# మిషన్ భగీరథ నీళ్లు బంద్



**న్యాల్కల్ :**

గత ఆరు నెలలుగా జీతాలు చెల్లించా లేకపోవడంతో గత నాలుగైదు రోజుల నుంచి న్యాల్కల్ మండలం రాఘవపూర్‌మిషన్ భగీరథ నీళ్లు బంద్ అయ్యాయి. దీంతో మిషన్ భగీరథ నీళ్లు బంద్ చేయడంతో ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మిషన్ భగీరథ ఎస్ఈ రఘువీరు, ఈఈ విజయలక్ష్మి, ఏఈ అనిల్ కుమార్, సీఈ శ్రీనివాస్ రెడ్డి, జిటీఆర్ కాంట్రాక్టర్ మస్తాన్ రెడ్డిలు మంగళవారం నాడు రాఘవపూర్ మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్దకు చేరుకోగానే ఒకసారిగా గ్రామస్తులు, మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులు అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. 6 నెలలుగా జీతాలు ఇవ్వమంటే ఆ రోజు ఇస్తాం .. ఈరోజు ఇస్తాం అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప తమకు జీతాలు చెల్లించడంలో అధికారులు విఫలమవుతున్నారని కార్మికులు ఆరోపించారు. హిందువులకు పెద్ద పండగ అయినా దసరా పండుగ వచ్చినా కూడా తమకు జీతాలు చెల్లించడం లేదని, మేము మా కుటుంబ

మిగతా 2 లో..

## వైద్య సేవలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

జాతీయ ఆయుర్వేద దినోత్సవ సందర్భంగా మంగళవారం సిద్దిపేట



మిగతా 2 లో..

## ఏటిసి నిర్మాణ పనులు త్వరితగతిన

# పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



2 లో..

## పెండింగ్ ఉన్న కేసులపై

# సమీక్ష సమావేశం

- కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలి
- లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి
- రోడ్డు ప్రమాదాల నివారణకై తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి

పోలీస్ కమీషనర్ అనురాధ

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.......**

కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలని సిపి అనురాధ మంగళ వారం రోజున పోలీస్ కమీషనర్ కార్యాలయంలో హుస్నాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో పెండింగ్ లో ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024/2025 అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి ఏసిపి, సీఐ,ఎస్సై లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిందితులను అరెస్టు చేసే విషయంలో ఎలాంటి జాప్యం ఉండకూడదన్నారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం



# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

- వేగంగా ఇండ్లను నిర్మించుకోవాలి.....
- అధికారులు పర్యవేక్షించాలి.....
- బిల్లులు వెంట వెంటనే అందజేయడం....
- గత పదేండ్లలో పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరలేదు.....
- రాష్ట్ర కార్మిక,ఉపాధి కల్పన,గనుల శాఖ మంత్రి.......గడ్డం వివేక్ వెంకట్ స్వామి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

నిరుపేదలైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ముఖంలో ఆనందం చూసి సంతోషం



మిగతా 2 లో..

# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక



(మొదటి పేజీ తరువాయి..)

వేస్తుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి కల్పన,గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి స్పష్టం చేశారు.మంగళ వారం రోజున జిల్లా కేంద్రంలోని 37 వ వార్డు అంబేద్కర్,సిద్ధిపేట అర్బన్ మండల%శీ% ఎన్సా%శీ%పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారిని సన్మానించారు.అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేశామని తెలిపారు.37వ వార్డులో 78 ఇండ్లు, ఎంసాన్ పల్లి లో 127 ఇండ్లు మంజూరు చేశామన్నారు.సిద్ధిపేటలో లబ్ధిదారులు బెస్ట్ క్వాలిటీగా ఇళ్లను నిర్మించుకుంటున్నారని వారికి అభినందనలు తెలిపారు. వేగంగా ఇండ్లను నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఎక్కడ కూడా ఆపడం లేదన్నారు. నిర్మాణాలు పూర్తయిన ప్రకారం డబ్బులు వెంట వెంటనే లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్పారు.600 స్క్వేర్ ఫీట్లలోపు మాత్రమే ఇండ్లను నిర్మించుకోవాలన్నారు.

ఎక్కువ స్థలంలో నిర్మించుకుంటే బిల్లులు రావన్నారు.బేస్మెంట్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు, వాల్ నిర్మాణం పూర్తయిన తర్వాత మరొక లక్ష, స్లాబు వేసుకున్న తర్వాత రెండు లక్షలు, చివరిగా మరో లక్ష రూపాయలు వేస్తున్నామన్నారు. గడిచిన 10 ఏళ్లలో పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరలేదన్నారు.. పేద ప్రజల అవసరాలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి నిర్మాణంలో ఎలాంటి సమస్యలు లేకుండా లబ్ధిదారులతో మాట్లాడుతున్నామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇల్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.డిసెంబర్ తర్వాత సిద్దిపేట నియోజకవర్గానికి మరో 3500 ఇండ్లు మంజూరు చేయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత రాకుండా మైనింగ్ డిపార్ట్మెంట్ తో మాట్లాడి సిద్ధిపేటలో ఇసుక బజారును ఏర్పాటు చేస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం, ఐదు లక్షల నుండి 10 లక్షలు వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పెంపు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.పదివేల మంది ఉపాధ్యాయుల నియామకం నియామకం చేయడం జరిగిందన్నారు.కాళేశ్వరానికి బదులుగా తక్కువ ఖర్చులో గ్రావిటీ ద్వారా నీరందించే తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి,సిద్ధిపేట ఆర్డీవో సదానందం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల జీతాలు చెల్లించలేదని.. మిషన్ భగీరథ నీళ్లు బంద్



(మొదటి పేజీ తరువాయి..)

సభ్యులము ఎలా పండుగను జరుపుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు రావలసిన పెండింగ్ వేతనాలు ఇచ్చేలా చూడాలని వారు కోరారు. దీంతో ఆ శాఖ అధికారులు

స్పందిస్తూ ఈ 26వ తేదీన వరకు కొన్ని నెలల జీతాలు అయినా చెల్లించేలా చూస్తామని అధికారులు కార్మికులకు హామీ ఇచ్చారు. కానీ మీ మాటలు మేము నమ్మలేకపోతున్నామని, ఇలాంటి మాటలు మేము ఎన్నో విన్నామనీ, జీతాలు ఇచ్చేంతవరకు మేము విధుల్లో చేరాబోమని కరాకండిగా తెల్చి చెప్పారు. కాగా రెండు మూడు రోజుల్లో కార్మికులకు జీతాలు అందుతాయి.. కార్మికులకు అధికారులు ఇచ్చిన హామీ నెరవేరుస్తారా.. అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం..

# పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం

(మొదటి పేజీ తరువాయి..)

తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలని తెలిపారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ విధులు నిర్వహించాలని అన్నారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. 2024 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి రాత్రి సమయాలలో బ్లూ కోల్డ్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలన్నారు. డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి స్వార్థమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దన్నారు నాన్ బేలబుల్ వారెంట్ సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల గురించి రోడ్ సేఫ్టీ కమిటీ, సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలి, యంఓ అపెండర్స్, సస్పెక్ట్లు, కేడీలు, డిసీలు, రౌడీలు, పై నిఘా ఉంచి వారి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అన్నారు .సీసీటీఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ వన్, పార్ట్ టూ, రిమాండ్ డైరీ, చార్జిషీట్ సీసీ నెంబర్ డాటా ను ఏరోజు కారోజు ఎంట్రీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, హుస్నాబాద్ ఏసీపి సదానందం, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, చేర్యాల సిఐ శ్రీను, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, హుస్నాబాద్ డివిజన్ ఎస్ఐలు లక్ష్మారెడ్డి, అభిలాష్, రాజు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# 75 ఏళ్లుగా గొల్లపల్లి గ్రామానికి ఎస్సీ సర్పంచ్ దూరమే!

(మొదటి పేజీ తరువాయి..)

మిగిల్చింది. ఈసారైనా ఎస్సీ రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గ్రామానికి చెందిన ఎస్సీ నాయకులు, బీఎస్పీ పార్టీ నాయకుడు . దావీద్ ఆధ్వర్యంలో కలెక్టర్కి వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారుఎవరి ఒత్తిడితో ఇప్పటివరకు ఎస్సీ రిజర్వేషన్ రాలేదు?రాజకీయ నాయకులు అడ్డుకోవడమేనా అసలు కారణం?రాజ్యాంగం అమలులో నిజంగా న్యాయం జరుగుతోందా"ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకుని, ఈసారైనా గొల్లపల్లికి ఎస్సీ రిజర్వేషన్ సర్పంచ్ స్థానాన్ని ఇవ్వాలి."

# వైద్య సేవలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.



(మొదటి పేజీ తరువాయి..)

పట్టణంలోని నర్సాపూర్ వార్డు నెంబర్ రెండులోని ఎంపీపీ స్కూల్లో ఆయుష్ డిపార్ట్మెంట్ వారు ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హైమావతి వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుర్వేదం అనేది ఒక వైద్య%శీ% కాదని ఆయుర్వేద ఒక జీవన విధానం అని అన్నారు. వేల సంవత్సరాలుగా ఆయుర్వేద వైద్యం భారతీయుల జీవితాల్లో భాగమైందని తెలుపుతూ సూర్యుని ద్వారా లభించే శక్తిని స్వీకరించి సహజసిద్ధంగా పెరిగే ప్రకృతి సిద్ధమైన మొక్కల నుండి సేకరించిన వివిధ భాగాల ద్వారా ఆయుర్వేదిక్ మందులను తయారు చేస్తారని అన్నారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా నేరుగా వ్యాధి నయం అవడానికి ఈ మందులు పనిచేస్తాయని తెలిపారు. ప్రతి అల్లోపతి మందులకు బదులు ఆయుర్వేద మందులను వాడాలని సూచించారు. మితాహారం, మరియు మసాలాలు తక్కువ తీసుకోవడం వలన రోగాలకు దూరంగా ఉండవచ్చని సూచించారు. ఏదైనా అనారోగ్యానికి గురైనప్పుడు ఆయుర్వేదిక వైద్యుల సలహాలతో ఆయుర్వేద మందులను వాడాలని అన్నారు.. ఈ వైద్య శిబిరం దాదాపు 300 మంది వైద్య పరీక్షలు చేసుకొని మందులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ మంజులా రాజనర్సు, ఆయుర్వేద వైద్యం జిల్లా ఇంచార్జి డాక్టర్ ఉమాదేవి, ఆయుర్వేద వైద్యులు తదితరులు పాల్గొన్నారు

# ఏటిసి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి



అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ( ఏటిసి) భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నాణ్యత ప్రమాణాలు, మిగిలి ఉన్న పనులపై పూర్తి చేయవలసిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఏటిసి ని త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని అన్నారు.. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో అత్యాధునిక సాంకేతిక విద్య అందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా ముందుకు పోతున్నామని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ జోనల్ మేనేజర్ అనురాధ, డి .ఈ రాందాస్, ఎలక్ట్రికల్ డి ఈ వాణిలత సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాలనీ వరద సమస్యకు శాశ్వత

# పరిష్కారం దిశగా అడుగులు...

### ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ ,ముత్తంగి నూతన కాలనీలలో వరద ముంపుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాలనీలో పర్యటించారు. వర్షాలు పడినప్పుడు వరదల మూలంగా ఏర్పడుతున్న సమస్యకు శాశ్వత ముగింపు పలుకుతూ అతి త్వరలో ఆరు కోట్ల రూపాయలతో బాక్స్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

ముత్తంగి పరిధిలోని విజేత కాలనీ, రమణ ఎంక్లేవ్, నాగార్జున కాలనీ, రాధమ్మ కాలనీ ,బాలాజీ నగర్, బృందావన్ కాలనీ, రాయల్ కాలనీలలో ఎమ్మెల్యే జీఎంఆర్ స్వయంగా పర్యటించి కాలనీ ప్రజలతో మాట్లాడి అతి త్వరలో పనులు ప్రారంభిస్తాం అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముత్తంగి ఇస్నాపూర్ చెరువుల నుండి అలుగులు పారుతూ జాతీయ రహదారి మీదుగా ప్రవేశిస్తున్న నీటిని కాలనీలోకి వెళ్లకుండా నూతన బాక్స్ డ్రైనేజ్ ద్వారా చిన్నవాగులోకి పంపించడం జరుగుతుందని తెలిపారు. కాలనీలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు వెంకట కిషన్ రావు, అజయ్ రెడ్డి, పంచాయితీరాజ్ శాఖ డి ఈ సురేష్, ఇరిగేషన్ డిఈ రామస్వామి, రహదారుల డి ఈ రామకృష్ణ, విద్యుత్ అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రిని కలిసిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**మునిపల్లి, మేజర్ న్యూస్**



రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావును ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిశారు. కలిసిన వారిలో మంగళవారం మాజీ ఎంపీపీ గౌడిగామా శైలజ శివశంకర్, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంతూర్ శశికుమార్, మండల యువత అధ్యక్షులు ఆనంద్ రావు, చిన్న చిల్మెడ తాజా మాజీ ఉపసర్పంచ్ దత్తు గౌడ్, మండల నాయకులు విఠల్ , మండల సీనియర్ నాయకులు పెదలోడి మాజీ ఎంపీటీసీ వెంకటేశం, గార్లపల్లి శంకరయ్య , చీలపల్లి నాగేష్, బొడిశెట్టిపల్లి పాండు, పిల్లోడి ధనరాజ్ గౌడ్, ప్రభు గౌడ్, తాటిపల్లి సుధాకర్ రెడ్డి, రవి, సంచుల ప్రసాద్ ,పెద్దలోడి గ్రామ అధ్యక్షులు మొగులయ్య, గార్లపల్లి గ్రామ అధ్యక్షులు ఈశ్వరప్పలు కలిశారు.



## జోగిపేటలో అన్నదానం

**అందోల్ మేజర్ న్యూస్:**

సిరి, స్నేహ, మాతా అసోసియేషన్ ఆధ్వర్యంలో జోగిపేటలోని పబ్బతి హనుమాన్ దేవాలయం ముందు దేవీ నవరాత్రోత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన దేవీ మండపం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దేవీ పూజ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ పన్యాల మాధవరెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి భౌతిక కాయానికి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. వారితో పాటు టీపీసీసీ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ ఎస్టీ లను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలి...

**దుబ్బాక మేజర్ న్యూస్:**

ఎస్సీ,ఎస్టీ ల ఔత్సాహిక పారి శ్రామిక వేత్తలకు అన్ని రకాల సహాయ సహాకారాలను అందించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ లను పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు ప్రణాళిక బద్దంగా కార్యచరణను అమలు చేయాలన్నారు. డిఐసి లబ్దిదారులకు సకాలంలో సబ్సిడీ ని చెల్లించాలని ఆదేశించారు. టి ప్రైడ్ పథకం కింద భూమి కేటాయింపులు చేయాలని పరిశ్రమల ఏర్పాటు కు ఆర్థికంగా ప్రోత్సాహన్ని అందించాలన్నారు. వ్యాపారరంగంలో రాణించేందుకు నిధులను విడుదల చేయాలన్నారు. తమ శాఖ ద్వారా నిరుద్యోగుల వివరాలను సేకరించి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని అధికారులు చైర్మన్ కు వివరించారు. ఈ కార్యక్రమం లో కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మి నారాయణ రేణికుంట్ల ప్రవిణ్ రాము బాబు నాయక్,రాష్ట్ర పరిశ్రమల,వాణిజ్య శాఖ కమిషనర్ చక్రవర్తి అడిషనల్ కమిషనర్ రాజ్ కుమార్ దళిత సంఘాల నాయకులు బిట్ల వెంకటేశ్వర్లు పి. శంకర్ కల్లూరి సంజివ్ పులి కల్పన తదితరులు పాల్గొన్నారు.



## తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో శ్రీ తుల్జా భవాని మాత దేవాలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... చిట్కుల్ గ్రామంలో స్వయంభుగా వెలసిన అమ్మవారి దేవాలయ అభివృద్ధికి తాను సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. భవాని మాత కృపతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. పూజ అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉపేందర్, రమేష్ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ మాధవరెడ్డి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ పన్యాల మాధవరెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి భౌతిక కాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆయనతో ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మండల అధ్యక్షులు జీడిపల్లి రవి నాయకులు లింగాల వెంకట్ రెడ్డి పంజాల శ్రీనివాస్ గౌడ్ బాలమల్లేశం గౌడ్ బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# గాయత్రీ దేవిగా వనదుర్గమ్మ



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ప్రసిద్ధి చెందిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. రెండో రోజు మంగళవారం వనదుర్గామాతను గాయత్రీ దేవి (బ్రహ్మచారిని) రూపంలో, గులాబీ రంగు చీర, వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. సింగూరు ప్రాజెక్టు నుంచి దిగువకు నీటిని వదలడంతో వనదుర్గామాత ఆలయం జలదిగ్బంధంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఆలయం ముందున్న ఏడు పాయల్లో ఒకటైన నదీ పాయ ఉధృతంగా ప్రవహించడంతో మూలవిరాట్ అమ్మవారిని దర్శించుకునే భాగ్యం లేకుండా పోయింది. దీంతో రాజగోపురంలో ప్రతిష్టించిన ఉత్సవ విగ్రహం వద్ద పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. మూలవిరాట్ అమ్మవారిని దర్శించుకునే భాగ్యం లేకుండా పోయిందేనని భక్తులు కాస్త చింతనకు లోనవుతున్నారు. ఆలయ ఆవరణలో ఉన్న గోకుల్ షెడ్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వేకువ జాము నుంచే ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు కొనసాగిస్తూ భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు. ప్రతిరోజు నిత్యాన్నదానం కొనసాగుతుంది. ఆయా కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**నేడు అన్నపూర్ణాదేవిగా వన దుర్గమ్మ దర్శనం**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజైన బుధవారం వనదుర్గామాత అన్నపూర్ణా(చంద్ర ఘంటా) దేవి రూపం, నీలం రంగు వస్త్రంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

# బతుకమ్మ పండగ ఏర్పాట్లను పరిశీలించిన దుబ్బాక పుర కమిషనర్



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక పురపాలికలోని ధర్మాజీపేట ఏడవ వార్డులో చెరువు కట్ట వద్ద బతుకమ్మ పండగ ఏర్పాట్లను మంగళవారం పుర కమిషనర్ కె.రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు వద్ద ఉన్న పిచ్చి మొక్కలను బ్లేడు ట్రాక్టర్తో శుభ్రం చేయించడంతో పాటు మట్టిని పోయాలని సిబ్బందికి సూచించారు.బతుకమ్మ పండుగ సందర్భంగా పురపాలికలో బతుకమ్మ పండగ ఏర్పాట్లకు రూ.10 లక్షలు కేటాయించినట్లు తెలిపారు.దుబ్బాక పట్టణంతోపాటు చెల్లాపూర్ దుంపలపల్లి మల్లయ్యపల్లి లచ్చపేట చేరువాపూర్ ధర్మాజీపేట వార్డుల్లో బతుకమ్మ మెట్లను పరిసరాలను శుభ్రం చేయించడంతోపాటు విద్యుత్ లైట్ల ఏర్పాటు బతుకమ్మ మెట్లకు రంగులను వేయించనున్నట్లు తెలిపారు. పురపాలికలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లోటుపాట్లు లేకుండా పూర్తిస్థాయిలో బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట పురపాలిక మేనేజర్ శ్రీనివాస్ సిబ్బంది బుస ప్రవీణ్ అనిల్ తదితరులు ఉన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులు బ్యాంక్ ఖాతాలు ఇవ్వాలి



## తూప్రాన్ ఆర్టీవో జయ చంద్రారెడ్డి

**తూప్రాన్ : మేజర్ న్యూస్**

తూప్రాన్ మండలంలోని రీజనల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులు ఆర్ ఆర్ ఆర్ పరిహారం కోసం బ్యాంకు అకౌంట్ లను రైతులు ఇవ్వాల ఆర్డీవో జయ చంద్రారెడ్డి తెలిపారు630 లకు గాను 505 అకౌంట్లను ఇచ్చారని వెల్లడిఈ నేపథ్యంలో, ఆర్.డి.ఓ కార్యాలయం లో ఆర్ ఆర్ ఆర్ సిబ్బందులతో మరియు తూప్రాన్ తహసీల్దార్ చంద్రా శేఖర్ రెడ్డి తో కలిసి క్షేత్ర సిబ్బంది తో మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశం లో ఇప్పటికే 630 మంది రైతులకు గాను 505 మంది రైతుల నుండి బ్యాంకు ఖాతా వివరాలు సేకరించినట్లు తెలిపారు. తమ బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించిన రైతుల ఖాతాల్లో పరిహారం నేరుగా జమ చేయబడునని, అయితే ఇప్పటికీ బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించని లబ్ధిదారుల ఖాతాల్లో చెల్లింపులు జరగవు అని తెలిపారు,కాబట్టి, ఇప్పటివరకు బ్యాంకు ఖాతా వివరాలు ఇవ్వని రైతులు మరియు లబ్ధిదారులు, తక్షణమే సంబంధిత ఆర్డీవో సిబ్బందికి తమ బ్యాంకు పాస్‌బుక్ నకలు, ఆధార్ కార్డు మరియు ఇతర అవసరమైన పత్రాలను సమర్పించాలని ఆర్డీవో తెలిపారు. అయితే, కొందరు రైతులు నష్టపరిహారం పెంపు కొరకు కోర్టును ఆశ్రయించాలనే ఉద్దేశ్యము తో బ్యాంకు ఖాతా వివరాలు తెలుపడం లేదని, కానీ నష్టపరిహారాన్ని పొందిన తరువాత కూడా వారు కోర్టును ఆశ్రయించవచ్చని, దానికి దీనికి సంబంధం లేదని ఆయన తెలిపారు. బ్యాంక్ అకౌంట్ వివరాలు ఇవ్వక పోతే, జిల్లా కలెక్టర్ మధ్యవర్తిత్వ%శీ% తో ఇచ్చే పరిహార పెంపు అవకాశాన్ని కూడా కోల్పోతారని తెలిపారు.ప్రభుత్వం రైతులందరికీ సమయానికి పరిహారం అందేలా కట్టుబడి ఉన్నందున, లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా తమ ఖాతా వివరాలను అందించి, చెల్లింపులు పొందవలసిందిగా ఆర్డీవో తెలిపారు, ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది నవీన్, ప్రేమ్ కుమార్, నాగరాజు, మంజుల, బాబు, తదితరులు పాల్గొన్నారు,

# పోషణ మాసోత్సవం.....



**మద్దూరు/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో మంగళవారం అంగన్వాడీ టీచర్లు పోషణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ పుష్పలత రిలయన్స్ ఫౌండేషన్ సిఆర్పి భార్గవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడుకోవాలని సూచించారు. అనంతరం చిరుధాన్యాల ప్రాముఖ్యతపై బాలింతలకు గర్భిణీలకు సూచించారు. చక్కెర ఉప్పు వాడకాన్ని తగ్గించాలని దానివల్ల అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ప్రకృతిలో సహజంగా లభించే తప్పులు ఆకుకూరలు, కూరగాయలు వంటి వాటిని ఎక్కువగా ఉపయోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పిల్లలు ఆడుకోవడానికి కర్ర బొమ్మలను ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అరుణ జ్యోతి, చంద్రకళ, అంగన్వాడి విద్యార్థులు తల్లిదండ్రులు బాలింతలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ . పద్మదేవేందర్ రెడ్డి





**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని మంగళవారం మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు . పద్మ దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మహిళా నేతలతో కలిసి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుబిక్షంగా ఉండాలని ఆంజనేయస్వామి ని వేడుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా చూడాలని కోరినట్లు ఆమె తెలిపారు



# పంటల వివరాలు నమోదు చేసుకోవాలి.....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**

పంటల వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి (ఏవో) బూరెల రామకృష్ణ సూచించారు. మంగళవారం మద్దూరు మండల కేంద్రంలో వర్షాకాలంలో సాగుచేసిన పంటల పరిశీలించి వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా సర్వే నంబర్ ప్రకారంగా రైతులు ఏ పంటలు వేశారు అని వివరాలను తప్పనిసరిగా వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓ లను సంప్రదించి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా పంటలు విక్రయించే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని సూచించారు. పంటల వివరాల నమోదుకై మద్దూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏ ఈ ఓ లు నిరంతరం అందుబాటులో ఉంటారని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజు, పలువురు రైతుల తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎం గోడౌన్ రక్షణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**

కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం పక్కన గల ఈవీఎం గోడౌన్ లో పోలీస్ సిబ్బందితో భద్ర పరిచిన ఈవీఎం మిషన్లను భద్రపరిచిన గదులను పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ తెరిచి భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల రక్షణ చర్యలను మంగళ వారం రోజున పరిశీలించారు.అనంతరం వెంటనే గోడౌన్ ను సీజ్ చేశారు. ఎలక్షన్స్ ఈవిఎం గోడౌన్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించి గట్టి రక్షణ కల్పించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడు మాసాల సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోడౌన్ ను సందర్శించి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ ప్రధాన డోర్ ను , ఈవీఎంలను భద్రపరిచిన రూముల వద్ద రక్షణ చర్యలను పరిశీలించడం జరిగిందన్నారు.ఎన్నికల సంఘం నిబంధనల మేరకు రక్షణ ఏర్పాట్లు సవ్యంగా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఎస్పీ బాలు, ఉమేష్, కలెక్టరేట్ ఎలక్షన్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జంబి మొక్కను నాటిన మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

గ్రీన్ ఇండియా చాలెంజ్ ఆధ్వర్యంలో రాజ్యసభ మాజీ సభ్యులు జోగినపల్లి సంతోష్ రావు పిలుపుమేరకు మంగళవారం నాడు కరీంనగర్ రామాలయం గుడి ప్రాంగణంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా నేతలతో కలిసి మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎం.పద్మ దేవేందర్ రెడ్డి జమ్మి మొక్కను నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో దసరా నాడు జమ్మి చెట్టును పూజించడం ఆచారమని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు హిందూ సంస్కృతి, సంప్రదాయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న జమ్మిచెట్టును ప్రతి గుడి ఆవరణంలో నాటాలని కోరారు.ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు తలపెట్టాలని సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మహిళా నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బస్సు స్టాండ్ రైల్వేస్టేషన్ లలో బాంబు స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మాదకద్రవ్యాలైన గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, అమ్మకాలు, సేవించడం నియంత్రించేందుకు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రామాయంపేట ఎస్ఐ అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం డాగ్‌స్క్వాడ్‌తో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రామాయంపేట మండలంలో అక్కన్నపేట్ రైల్వేస్టేషన్‌తోపాటు రామాయంపేట, నిజాంపేట్ లలో బస్ స్టేషన్‌లు, ధాబాలు, కల్లు కాంపౌండ్లు, పాన్ షాపులు , అనుమానాస్పద ప్రదేశాలను డ్రగ్స్‌పై ప్రత్యేక శిక్షణ పొందిన డాగ్‌తో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలన, అక్రమ రవాణా అరికట్టడం, మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ వంటి వాటి విక్రయం పైన నిఘా పెట్టడం ,గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, రవాణా చేసినా, విక్రయించినా సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అని పోలీస్ లు హెచ్చరించారు.యువత తాత్కాలిక ఆనందం కోసం జీవితాలను నాశనం చేసుకోవద్దని ,గంజాయి రహిత జిల్లా సాధనలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాల వ్యాపారం చేస్తున్నారని తెలిసిన వెంటనే డయల్ 100, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908, లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించవలసిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి పోలీస్ లు చేశారు .ఈ తనిఖీల్లో ఏఎస్ఐ. కృష్ణయ్య ,డాగ్‌స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ సంస్కరణలతో ఊతమిచ్చిన వ్యాపారాలు




**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్ తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యాపారాలకు ఎంతో ఊతమిచ్చిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ పేర్కొన్నారు.మంగళవారం మెదక్ పట్టణంలోని ఆటోనగర్ గల వాసు మోటార్స్ హీరో షోరూం వద్ద బీజేపీ శ్రేణులు మోడీ, ఎంపీ రఘునందన్ రావ్ ల చిత్రపటాలతో అభినందన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని మోడీ తీసుకునే సాహసోపేత నిర్ణయాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.ఆటో మొబైల్ రంగంలో కార్లపై లక్షకు పైగా తగ్గింపు, టూ విల్లర్ వాహనాలపై రూ 10వేల నుంచి రూ 15వేల వరకు తగ్గింపు లభిస్తుందన్నారు. మోడీ నిర్ణయాలతో వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ జిల్లా నాయకులు ఎంఎల్ఎన్ రెడ్డి, నల్లాల విజయ్, రంజిత్ రెడ్డి, శంకర్, వడ్ల జనార్దన్, బెండ వీణ,శివ పట్టణ బీజేపీ అధ్యక్షులు నాయిని ప్రసాద్, హీరో షోరూం యజమాని బండ నరేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా పశు వైద్య శిబిరం



**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మండలం యావాపూర్ గ్రామంలో మంగళవారం ఉదయం శ్రీసత్య సాయి ట్రస్ట్, లయన్స్ క్లబ్ ఆఫ్ తూప్రాన్ – మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో ఉచిత మెగా పశు వైద్య శిబిరం, ఫెర్టిలిటీ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్. వెంకటయ్య తో కలిసి గర్భకోశ వ్యాధి నివారణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ పాడి పశువులలో పునరుత్పత్తి సమస్యలు రైతుల లాభనష్టాలపై ప్రభావం చూపుతాయని, గర్భకోశ వ్యాధిగ్రస్త పశువులకు సమయానికి చికిత్సలు అందించి మందులు వాడాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని, మేలు జాతి దూడల సంతతికి కృత్రిమ గర్భధారణ విధానాన్ని రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో మొత్తం, 18 ఆవులు, 48 గేదెలలో గర్భకోశ పరీక్షలు, 72 పశువులలో సాధారణ వ్యాధుల పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా దూడలకు నట్టల నివారణ మందులు, పాడి పశువులకు క్యాల్షియం, లివర్ టానికులు, మినరల్ మిక్చర్ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, సెక్రటరీ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, లయన్ జగ్గన్నగారి దామోదర్ రెడ్డి, సహాయ సంచాలకులు డాక్టర్ తిరుపతి, తూప్రాన్ మండల పశువైద్య అధికారి డాక్టర్ లక్ష్మిశ్రీ, చేగుంట లయన్స్ క్లబ్ అధ్యక్షులు శంభుని శ్రీనివాస్, సెక్రటరీ నాగరాజు, ఎల్ఎస్ఏలు రాజిరెడ్డి, రమేష్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ లయన్ డాక్టర్ డి. లింగమూర్తి, గోపాలమిత్రలు అశోక్, రామస్వామి, శ్రీనివాస్, శేఖర్, ఆఫీస్ సబార్డినేట్స్ కృష్ణ, చిరంజీవి, రామకృష్ణ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రెండవ రోజు గాయత్రి మాతగా దర్శనం

**తూప్రాన్: మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని దేవి గార్డెన్స్ లో నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగుతున్నాయి. సలాక రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో రెండవ రోజు అమ్మవారు గాయత్రి మాత రూపంలో అలంకరించబడి భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, చండీ హెూమం, గాయత్రి హెూమం నిర్వహించగా, ఆలయం ప్రాంగణం భక్తుల సందోహంతో కిక్కిరిసిపోయింది. అమ్మవారి కృపకటాక్షం కోసం దూరదూరాల నుండి భక్తులు తరలివచ్చి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం లక్ష్మణ్ నిర్వహించగా, వందలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే దుర్గా మాత మాలధారణ స్వాములు దీక్షలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు. ఉత్సవ వాతావరణంలో భక్తులు నవరాత్రి ఉత్సాహంతో నిండిపోయి 'జై గాయత్రి మాత' నినాదాలతో పూజా ప్రాంగణం ప్రతిధ్వనించింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేటమండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన వడ్ల బ్రహ్మయ్య(53) మంగళవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతుని దహన సంస్కారాలకు గ్రామ తాజా మాజీ ఎంపిటిసి నంద్యాల బాల్ రెడ్డి,3వేల ఆర్థిక సాయం అతని కుమారునికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆకుల మహేష్ భాజ సత్తయ్య, తిరుమలయ్య, వంగాల భాగయ్య,వడ్ల భూమయ్య, వడ్ల పరమేశ్వర్,ఒడ్డే రవి, తదితరులు పాల్గొన్నారు.

# చత్తీస్‌గఢ్ ఎన్కౌంటర్ లో మృతిచెందిన కోహెడ వాసి

**మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ఖాతా రామచంద్రారెడ్డి మృతి**

**మేనమామ ఇంటి నుంచి అబూజామడ్ దాకా..**

**ఖాతా రామచంద్రారెడ్డి దంపతుల ప్రస్థానం**





**సిద్ధిపేట ప్రతినిధి /కోహెడ మేజర్ న్యూస్:**

ఛత్తీస్గఢ్ రాష్ట్రం అబూజ్మాడ్లో జరిగిన ఎన్ కౌంటర్లో సిద్ధిపేట జిల్లాకు చెందిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు ఖాతా రామచంద్రారెడ్డి కన్ను మూయడంతో జిల్లా ఒక్కసారిగా ఉలిక్కి పడింది. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లికి చెందిన ఖాతా మల్లారెడ్డి, వజ్రమ్మలది వ్యవసాయ కుంటుంబం.వారి పెద్ద కుమారుడు ఖాతా రామచంద్రారెడ్డి కాగా,రెండో కుమారుడు ఖాతా వెంకట్ రెడ్డి,గ్రామంలో ఆర్ఎంపీ వైద్యుడిగా పనిచేస్తున్నాడు. 1980-85 మధ్య కాలంలో ఖాతా రామచంద్రారెడ్డి విద్యాభ్యాసం నిమిత్తం సిద్దిపేట పట్టణం నాసర్ పురలోని మేనమామ పెరుగు బాల్ రెడ్డి ఇంటి వద్ద నుండే. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్య సిస్తూ పట్టణంలో విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచే శాడు.ఈ క్రమంలో శాకమూరి అప్పా రావుతో స్నేహం ఏర్పడింది. ఉపాధ్యా య సంఘాల్లో చురుకుగా పాల్గొని ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించాడు.ఈ నేపథ్యంలోనే ఖాతా రామచంద్రారెడ్డితో పాటుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న సిద్దిపేట పట్టణానికి చెందిన వడ్డెపల్లి శాంతతో పరిచయం ఏర్పడింది.ఆ పరిచయం ప్రేమగా మారి వివాహం చేసుకున్నారు.వారికి కొడుకు,కూతురు ఉన్నారు.తదనంతరం కోహెడ మండలం వర్కోలు గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఖాతా రామ చంద్రారెడ్డి విధులు నిర్వహించాడు.ఈ క్రమంలో ఛత్తీస్గఢ్ రాజధాని రాయపూ ర్లో న్యాయవాది వృత్తి కొనసాగిస్తూ ప్రజా ఉద్యమ బాటపట్టాడు. భార్య శాంత సైతం మావోయిస్టు పార్టీలో కొన సాగింది.ఓ సందర్భంలో శాంతను పోలీసులు అరెస్టు చేసి మహారాష్ట్ర జైలులో ఉంచారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నాటి సీఎం వైఎస్సార్ మావోయి స్టులతో జరిపిన శాంతి చర్చల సందర్భం గా శాంత చంచల్ గూడ జైలుకు బదిలీపై వచ్చి ఇటీవల విడుదలయ్యారు. శాంత ఆరోగ్య పరిస్థితి సైతం బాగాలేదని సన్ని హితుల ద్వారా తెలిసింది. సిద్దిపేట కేంద్రంగా వామపక్ష ఉద్యమానికి పురుడు పోసిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి మరణ వార్త సిద్దిపేట జిల్లాలో విషాదాన్ని నింపింది.

# హెూం గార్డుల సమస్యలను తెలుసుకున్న పోలీస్ కమీషనర్..... అనురాధ

**యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమ-శిక్షణ ముఖ్యం**

**హెూంగార్డు నుండి ఉన్నతాధికారి వరకు అందరం ఒకే కుటుంబం**

**హెూంగార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమే...**

**హెూంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం**



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని పోలీస్ కమీషనర్ అనురాధ తెలిపారు.జిల్లాలో ఉన్న హెూం గార్డు సిబ్బందికి మంగళవారం రోజున కమీషనర్ కార్యాలయంలో దర్బార్ నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న చిన్న పొరపాట్లతో జీవితం నాశనం చేసుకోవద్దన్నారు. వ్యక్తిగతంగా డిపార్ట్మెంట్ పరంగా క్రమశిక్షణ చాలా ముఖ్యమని అన్నారు. ఎవరు కూడా విధులకు చెప్పకుండా ఆబ్సెంట్/ గైర్హాజర్ కావద్దని చెప్పారు. ఆరోగ్య పరిరక్షణ గురించి ప్రతిరోజు వాకింగ్ రన్నింగ్ స్విమ్మింగ్ యోగ మెడిటేషన్ ఏదో ఒకటి తప్పకుండా చేయాలన్నారు.ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులు సక్రమంగా నిర్వహించగలుగుతామన్నాడు.

గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఆల్కహాల్ వాటికి బానిసలు కావద్దని సూచించారు, విధినిర్వహణ కుటుంబాన్ని సమభాగాలలో చూడాలని తెలిపారు, ఆన్లైన్ గేమ్స్ ఆన్లైన్ బెట్టింగ్ ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు. సివిల్ వివాదాలలో తల దూర్చవద్దన్నారు, మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. కారు నడిపేటప్పుడు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు, వచ్చే జీతం లో కొన్ని డబ్బులు భవిష్యత్తు అవసరాల గురించి పొదుపు చేసుకోవాలని తెలిపారు, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు. రేనికోట్స్, ఉలన్ జర్కిన్స్ త్వరలో అందజేస్తామని తెలిపారు. జిల్లాలో హెూంగార్డ్ మంచిగా విధులు నిర్వహిస్తున్నారని అభినందించారు. జిల్లాలోని హెూంగార్డ్స్ పిల్లలు జిల్లాలో ఏ ప్రైవేట్ స్కూల్లో చదివిన 50% ఫీజు కన్సిషన్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. హెూంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, , ప్రతి శనివారం పెరేడ్ నిర్వహించినప్పుడు సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు. పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ఇక ముందు కూడా ఇదే అదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదని, డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. ఏ సమస్య ఉన్నా అధికారులకు/ ఏఆర్ అడిషనల్ డీసీపీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఆర్ఎస్ఐ, లేద సిపి కార్యాలయానికి వచ్చి నేరుగా తెలపాలని సూచించారు. క్రమశిక్షణ తప్పితే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దర్బార్ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్, ఆర్ఎస్ఐ బాలకృష్ణ, హెూంగార్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లాలో ఉన్న హెూంగార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న గజ్వేల్ ఎస్సై రఘుపతి గౌడ్



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

గజ్వేల్ లోని వినాయక ఫర్నీచర్స్ దగ్గర తొగుట గ్రామానికి చెందిన చింత లక్ష్మి అనే మహిళ షాప్ ముందున్న మెట్లు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ అదుపు తప్పి, పక్కనే ఉన్న సర్వీస్ వైర్లను ఆసరా కోసం చేతితో పట్టుకొనగా కరెంట్ షాక్ తగిలి కిందపడినది. అదే సమయంలో అటుగా వెళ్తున్న గజ్వేల్ ఎస్సై వి.రఘుపతి తన సిబ్బంది సంతోష్, స్వామి మరియు స్థానికులతో కలిసి అంబులెన్స్ రప్పించి క్షతగాత్రురాలిని గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

## దుబ్బాకలో బేకరీకి రూ.2వేల జరిమానా...

**దుబ్బాక మేజర్ న్యూస్:**

బేకరీలో అపరిశుభ్ర వాతావరణంలో నాణ్యతలేని తినుబండారాలను తయారు చేయడంతో పాటు వాటిల్లో గడువు ముగిసిన వస్తువులను వినియోగిస్తున్నందుకు దుబ్బాక పట్టణంలోని ఒక బేకరీకి రూ. 2 వేల జరిమానా విధించినట్టు పురపాలిక మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఒక బేకరీని పురపాలక సిబ్బందితో ఆయన తనిఖీ చేసి ఆహార పదార్థాల తయారీగది స్టోర్ రూమ్ బేకరీ ఐటమ్స్ ఇతర తినుబండారాలను పరిశీలించారు. అపరిశుభ్ర పరిసరాల్లో బేకరీ ఐటమ్స్ తయారు చేస్తున్న సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మరోసారి నాణ్యతలేని ఆహార పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట శానిటరీ ఇంచార్జ్ శ్రీకాంత్ పురపాలక సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని దుండగుల చోరీ.....

**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్...**

దూళ్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామంలో తాళాలు వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఈనెల 21న తాళాలు వేసి ఉన్న ఎర్రోజు రామబ్రహ్మం ఇంట్లో దొంగలు చేరబడి ఇంట్లోని 25వేల విలువ చేసే ఇత్తడి స్టీల్ వంట సామాగ్రి తో పాటు వెండి వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. వృత్తిరీత్యా సిద్దిపేటలో ఉంటున్న రామబ్రహ్మం ఈనెల 22న స్వగ్రామంలోని తన ఇంట్లోకి చూడగా ఇంటి కిటికీలను పగలగొట్టి దొంగలు ఇంట్లోకి ప్రవేశించి చివరికి పాల్పడినట్లు తాను గుర్తించాడు. అదేరోజు గ్రామంలోని ఎస్సీ కాలనీలో సైతం దొంగలు ఇండ్లలో చోరికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. చివరి విషయంపై రామబ్రహ్మం మద్దూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. మద్దూర్ దూళ్మిట్ట మండలాల్లో వరుస చోరీలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలాల్లోని గ్రామాలలో పెట్రోలు నిర్వహించి వరస చోరీలకు పాల్పడుతున్న నిందితులను గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని దొంగతనాలను వివరించాలని ప్రజలు కోరుతున్నారు.



# రిటర్నింగ్ వాల్ శంకుస్థాపన చేసిన కార్పొరేటర్





**రామచంద్రపురం మేజర్ న్యూస్**

ఈరోజు రామచంద్రపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రపురం రాయసముద్రం చెరువు వద్ద నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ నాగులమ్మ తల్లి దేవాలయం వద్ద మట్టి కుంగి పోతుంది అని స్థానికులు వినత మేరకు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించి సుమారు 16.00 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి ఈరోజు స్థానిక నాయకులతో కలిసి మరియు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించిన రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ గారు.వారితో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ దివ్య,స్థానిక నాయకులు చిగురు శ్రీను,కిరణ్ గౌడ్,అప్పల భాస్కర్,నవీన్ గౌడ్,ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్,మాజీ ఎఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్,గారెళ్ల శ్రీశైలం,సిఎం మల్లేష్,రవి గౌడ్,సంతోష్,బైకన్ నవీన్ యాదవ్,కుమ్మరి రాజు,బికె శ్రీనివాస్,ఎర్ర హన్మంతు,నాగరాజు గౌడ్,కిట్టు,కుమ్మరి సత్యనారాయణ తదితరులు.

# బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను సమీక్షించిన ...ఎమ్మెల్యే

## బతుకమ్మ వేడుకల సజావుగా నిర్వహణ కోసం మౌలిక పరిశీలన చేసిన ఎమ్మెల్యే





**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఈ నెల 29 వ తేదీ సోమవారం సాయంత్రం నిర్వహించబోయే సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్ల సందర్భంగా మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సాకి చెరువు కట్టపై బతుకమ్మ పండుగ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల సౌకర్యం కోసం భద్రత ఏర్పాట్లు మరియు పద్ధతులు సమీక్షించారు. స్థానిక అధికారులకు సూచనలు ఇచ్చి పండుగ విజయవంతం చేయడం కోసం సూచనలు చేశారు. తెలంగాణ ఆడపడుచుల పండుగ అంటే గుర్తొచ్చేది బతుకమ్మ పండుగ అని ఆయన తెలిపారు. ప్రముఖ జానపద సినీగయ కళాకారులచే సాంస్కృతిక విభావరి ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. బతుకమ్మ ఘాట్ వద్ద మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిహెచ్ఎంసి సిబ్బందితోపాటు గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యుత్ దీపాలు తాగునీరు అత్యవసర వైద్య సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది విధుల్లో ఉంటారని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, విజయ్ కుమార్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈ ఈ సురేష్, డిఈ కృష్ణవేణి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి ఫలించింది... గీతం పరిశోధకురాలకు డాక్టరేట్

## విద్యా ప్రస్థానంలో మరో మెట్టు ఎక్కిన గీతం విద్యార్థిని

**పటాన్ చేరు మేజర్ న్యూస్**



పటాన్ చేరు మండల పరిధిలోని రుద్రారం గీతం విశ్వవిద్యాలయం లోని ఈఈసిఈ విభాగం పరిశోధక విద్యార్థిని డి రమాదేవి డాక్టరేట్కు అరవత సాధించారు. ఆమె విజ్ఞాన పరిశోధనలు గొప్ప ప్రవీణ్యం కనబరిచారు. పరిశోధన విభాగంలో నూతన విషయాలను అభివృద్ధి చేశారు. ఈ విజయంతో విద్యా రంగంలో గీతం పేరు గుర్తింపు పొందింది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వయసున గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ త్రినాధ రావు మంగళవారం ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ రమాదేవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పిహెచ్డి పట్టాకు అర్వత సాధించడం పట్ల గీతం అధ్యాపకులు పలువురు అభినందించినట్లు తెలిపారు.

# శ్రీరాజరాజేశ్వరి దేవిగా ముమ్మదేవి అమ్మవారు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయికోడ్ లోని ముమ్మదేవి అమ్మవారు మంగళవారం రెండవ అవతారంగా శ్రీరాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు,ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు ఆహ్వానం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణంలోని సన్ రైస్ హాస్పిటల్ రోడ్డు లో ఈనెల 25 తేదిన మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్ (నాని) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివ శక్తి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానం పలికారు.. ఆహ్వాన పత్రిక అందించిన దాంట్లో మధుసూదన్ రెడ్డి, జీవి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి ఉన్నారు...

# కుస్నూర్ కూలిన బ్రిడ్జిని సొంత డబ్బులతో మరమ్మతులు చేపట్టిన గ్రామస్తులు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుస్నూర్ గ్రామ శివారులోని గల గుర్మిళ్ళ వాగు బ్రిడ్జి అకాల వర్షాల కారణంగా పూర్తిగా ధ్వంసం కావడంతో గ్రామ ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు పలుమార్లు అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్న ఫలితం లేకపోయింది అందుచేత గ్రామస్తులు సొంత డబ్బులతో సిమెంట్ కంకరతో రోలింగ్ చేసి మరమ్మతులు మంగళవారం నాడు చేయడం జరిగింది ఇటీవల వాగులో ఒక వ్యక్తి కొట్టుకుపోయి చనిపోవడంతో గ్రామస్తులు కలత చెంది ఈ యొక్క బ్రిడ్జి మరమ్మతులు చేపట్టినారు ఈయొక్క కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సతీష్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒగ్గు శ్రీనివాస్, రాజశేఖర్ గౌడ్, మరియు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు



# ఆపదలో అండగా సీఎం సహాయ నిధి...

## ప్రజల పక్కన నిలిచిన సీఎం రిలీఫ్ ఫండ్..లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన.. ఎమ్మెల్యే



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 125 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి, పథకం ద్వారా మంజూరైన 57 లక్షల 74 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆపదలో అండగా సీఎం సహాయ నిధి చాలా రుణపడుతుంది. జీవనాధారంగా నిలిచిన సీఎం సహాయ నిధి. నిరుపేదలకు జీవిత రక్షకంగా సీఎం సహాయం, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ద్వారా తక్షణ సహాయం,అవసరమైన ప్రతి ఒక్కరికి సీఎం సహాయనిది చేరేలా అధికారుల కృషి అభినందనలు, ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే సాయం అందించే ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక







**మిరుదొడ్డి, మేజర్ న్యూస్.......**

ఈ నెల 12 నుంచి 14 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ పోటీల్లో మెదక్ జిల్లా బాలికల జట్టు ప్రథమ స్థానం లో నిలిచిందని ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టం బైరయ్య మంగళ వారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.ఈ పోటీల్లో జిల్లా జట్టు నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరచిన జిల్లా క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం జరిగిందన్నారు.బాలికల జట్టు నుంచి శ్రావణి,శరణ్య బాలుర జట్టు నుంచి ఎం. కృష్ణ, చైతన్య ఎంపికయ్యారన్నారు.వీరు తమిళనాడు లోని డిండిగల్ పిఎస్ఎన్ఏ కాలేజీ గ్రౌండ్ లో ఈ నెల 25-30 వరకు జరిగే జాతీయ 44 వ సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున జిల్లా క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.

# డీజే సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు

## పోలీస్ కమీషనర్ ..... అనురాధ

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**



జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం ఈ నెల 25 న ఉదయం 6:00 నుండి వచ్చే నెల 10 న ఉదయం 6 గంటల వరకు పోలీస్ యాక్టు ఆమలులో ఉంటుందని సిపి అనురాధ మంగళ వారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు. డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు ఈ నెల 25 న ఉదయం 6 గంటల నుండి వచ్చే నెల 10 న ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుందన్నారు. 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ %డ% కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగిందన్నారు. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ దుర్వినియోగంపై పోలీసులకు ఫిర్యాదు

### - గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి నాయకులు



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

గజ్వేల్ పట్టణంలో ముట్రాజ్ పల్లి రోడ్డు లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు వారి వ్యక్తిగత మీడియా సమావేశాలకు వాడుకోవడం చట్టరీత్య నేరం ఈనెల 21-09-2025 ఆదివారం రోజున కొందరు ప్రైవేటు వ్యక్తులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని దుర్వినియోగానికి పాల్పడ్డారు, వారికి ఎటువంటి ప్రభుత్వ బాధ్యతలు లేకున్నా వారి సొంత వ్యవహారాలకు మీడియా సమావేశాలు నిర్వహించుకోవడం చట్ట వ్యతిరేక చర్యగా భావిస్తుంది అని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రవేట్ వ్యక్తులు వాడటాన్ని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్, మడుగురి నరసింహ ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బీజేపీ కార్యదర్శులు చిక్కుడు ప్రసాద్ పంజాల శివకుమార్ గౌడ్, బిజెపి నాయకులు నాగు ముదిరాజ్, మంద వెంకట్, కాళ్ల సాయికుమార్, బత్తిని నరేష్, శివలింగు బాలరాజ్, తుప్పతి నరేష్, చిక్కుడు సాయి, కోటే స్వామి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

సిద్ధిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని రామాలయం దుర్గామాత కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం నాడు రెండో రోజు సందర్భంగా శ్రీ దుర్గామాత అమ్మవారు శ్రీగాయత్రిదేవి అవతారంలో దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హెూమం నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించిన దాతలు అయిన శ్రీరామ్ నీలిమ-కృష్ణ దంపతులు మాట్లాడుతూ అమ్మ వారి దయ ఉంటే అంతా మంచే జరుగుతుందని, అమ్మవారికి విశేష పూజలు, హెూమం నిర్వహించామని, అన్నదాన మహా ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించడానికి అవకాశం రావడం మా యొక్క పూర్వజన్మ సుకృతమని అన్నారు. అమ్మ దయతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ కృష్ణ-నీలిమ, రవి, స్వాతి, కౌశిక్, అక్షయ్, ప్రవళిక, కుటుంబ సభ్యులు, రామాలయం శ్రీదుర్గామాత విగ్రహా నిర్వహన కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హరితహారం చెట్లు నరికివేత.....

**మద్దూరు/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని సలకాపూర్ గ్రామంలో హరితహారం చెట్టు నరికివేసి విక్రయించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గూడ నర్సిరెడ్డి అనే రైతు సలాకాపూర్ గ్రామం నుండి మర్మాముల గ్రామానికి వెళ్లే రోడ్డు ప్రక్కన ఉన్న హరితహారం చెట్లను అక్రమంగా నరికి గ్రామంలోని కలప వ్యాపారి మల్లారెడ్డికి విక్రయించినట్లు తెలిపారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు కి సమాచారం అందించి ఈ సంఘటనకు పాల్పడిన వ్యక్తిపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని మద్దూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి అశోక్ తెలిపారు. హరితహారం చెట్లను నరికివేసి విక్రయించి సొమ్ము చేసుకున్న నర్సిరెడ్డి పై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## బాంబు స్క్వాడ్ అధికారుల తనిఖీలు..



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం పలు దుకాణాలు,ఆలయాలను డాగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాంబు స్క్వాడ్ విత్ డాగ్ తో సహా తనిఖీలు చేపట్టామన్నారు. గ్రామాలలో గంజాయి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల రవాణా ను అరికట్టేందుకు తనిఖీలు నిర్వహించామన్నారు.ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినట్లయితే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, ప్రకాష్,బాంబు స్క్వాడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవీ శరన్నవరాత్రులు



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ 21వ వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారిని హనుమాన్ దేవాలయంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టామని గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మశాస్త్రి అన్నారు.రెండోవ రోజు అమ్మవారు భక్తులకు గాయత్రి మాత రూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దుర్గామాత ఉత్సవ కమిటీ 20 వసంతాలు పూర్తి చేసుకుని 21వ వసంతంలోకి అడుగుపెట్టామన్నారు. ప్రతి సంవత్సరం అమ్మవారికి గ్రామస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో కొలుస్తారని ఆ అమ్మవారి దయవల్ల గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని కోరుకున్నారు. ప్రతి సంవత్సరం దాతల సహకారంతో అమ్మవారిని ప్రతిష్టించుకోవడం జరుగుతుందని వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి అనుగ్రహం ఉండాలని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు చల్మేటి నాగరాజు, ఉపాధ్యక్షులు తమ్మలి రమేష్, కోశాధికారి బజార్ చిన్న తిరుమల్ గౌడ్, సదా శివలింగం,పప్పుల కిష్టారెడ్డి, లచ్చపేట రాములు గౌడ్, నాయిని వెంకటేశం,ప్రసాద్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,రంజిత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, వినయ్ గౌడ్,జీడి.చంద్రకాంత్ గౌడ్,ప్రశాంత్, బూరుగుపల్లి బాబు,బన్నీ,రాము, కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోటర్ సైకిల్ ని ఢీ కొట్టిన కారు:

**కొల్చారం మేజర్ న్యూస్........**

మెదక్ జిల్లా కొల్చారం మండలం హెడ్ క్వార్టర్ రోడ్ నెంబర్765 డీ బస్ స్టాప్ సమీపంలో మోటర్ సైకిల్ ని ఢీ కొట్టిన కారు కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామస్తులు గోపాల్ రెడ్డి వరిగుంత నుండి కొల్చారం ఊర్లోకి వెళ్తున్న మోటార్ సైకిల్ టీ స్ 07ఈ కె 6902 గల మోటార్ సైకిల్ నీ మెదక్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న బెలనో కార్ టీ స్ 8ఎఫ్ డబ్ల్యు 6613 కారు ఢీకొనడం తో వ్యక్తికి గాయాలు కావడంతో స్థానికులు 108 కు కాల్ చేసి గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రికి పంపించారు కొల్చారం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ లక్ష్మీరెడ్డి వివరాలు సేకరించి కారుని అదుపులోకి తీసుకున్నారు.





# జిల్లాలోని చేగుంట మండలానికి చెందిన మదర్ శాలలో అస్వస్థతకు గురైన పిల్లల ఆరోగ్యం నిలకడగా ఉంది కలెక్టర్



**రామాయంపేట మేజర్ న్యూస్**

ఆహారం కలుషితం కారణంగా రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లోచికిత్సలు పొందుతున్న వారిని పరామర్శించిన కలెక్టర్.ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులను ఆరా తీసిన కలెక్టర్నాణ్యమైన వైద్య చికిత్సలు అందడంతో విద్యార్థులందరూ సేఫ్ జోన్ లోకి వెళ్లడం జరిగిందనిప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో పరిశుభ్రమైన వంట ప్రాధాన్యతనిస్తూ ఆహారం కలుషితం కాకుండా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ యాజమాన్యాలను ఆదేశించారు.మంగళవారం రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి కలుషిత ఆహారం వల్ల విద్యార్థుల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేగుంట మండలం ఇబ్రహీంపూర్ మదర్ శాల ముస్లిం ప్రైవేట్ వసతి గృహంలో బీహార్ రాష్ట్రానికి సంబంధించి పిల్లలు 25 మంది వసతి పొందుతున్నారని 23-09-2025 సోమవారం రాత్రి వారు తీసుకున్న భోజనంలో నాణ్యత లోపించి 10 మంది వాంతులు, విరోచనాలతో అస్వస్థత గురి కావడం జరిగిందని పదిమంది తీవ్ర అస్వస్థతను దృష్టిలో పెట్టుకుని 108 అంబులెన్స్ లో రామాయణం పేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తరలించడం జరిగింది అన్నారు తక్షణ సహాయ చర్యలపై

వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే వరకు వైద్య సేవలు అందించాలని రామాయంపేట వైద్యాధికారులకు అధికారులకు సూచించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. కలుషిత ఆహారం సంఘటనపై పూర్వోపరాలు తెలుసుకోవడానికి మెడికల్ బృందాన్ని కమిటీగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు, విద్యాసంస్థలు, హొటల్స్ రెస్టారెంట్లను ఆహారం పరిశుభ్రతలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.ఆరోగ్యంగా ఉండటానికి వంటగదిని, ఆహారాన్ని శుభ్రంగా ఉంచుకోవడం. ఆహారాన్ని వండే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం, పాత్రలు, కట్టింగ్ బోర్డులను శు భ్రంగా ఉంచడం, తాజా పదార్థాలను వాడటం, వండిన ఆహారాన్ని సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయడం వంటివి పరిశుభ్రమైన వంటలో ముఖ్యమైనవిగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట తాసిల్దార్ రజని, డాక్టర్ శివ దయాల్, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు



## వరి పంట పరిశీలన

**రామాయంపేట మేజర్ న్యూస్**



ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వానాకాలం సీజన్ మొదటి వారంలో ఎం టి యు 1010 రకం వరి విత్తనాలను ప్రతి గ్రామానికి ఇద్దరు రైతులకు అందజేయడం జరిగింది వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల చేత రూపొందించినటువంటి నాణ్యమైన విత్తనం రైతుల ద్వారా అభివృద్ధి పరిచి మిగతా రైతులకు ఇవ్వాలనే సదుద్దేశంతో వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం వరి పంటను పరిశీలించడం జరిగింది నాణ్యమైన విత్తనాలతో పాటుగా విత్తన దశ నుండి పంట కోత వరకు వివిధ దశల్లో చేపట్టవలసిన సస్యరక్షణ మరియు సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను రైతులకు తెలియజేస్తూ నాణ్యమైన విత్తనం అభివృద్ధి చెందే విధంగా రామయంపేట డివిజన్ పరిధిలో రామయంపేట నిజాంపేట మండల రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీమతి నిర్మల గారు ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణతో కలిసి మంగళవారం రామయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో యాదయ్య అనే రైతు యొక్క క్షేత్రాన్ని సందర్శించడం జరిగింది చిరు పొట్ట దశలో చీడపీడలు సోకకుండా ముందు జాగ్రత్త చర్యగా కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు మరియు కార్బన్డిజం మ్యాంకో జబ్ కలిగిన తెగులు మందును పిచికారి చేసినట్లయితే తర్వాత దశల్లో కాండం తొలిచే పురుగు మరియు అగ్గి తెగులును కొంతవరకు అరికట్టే అవకాశం ఉందని తెలిపారు ఈ సందర్భంగా ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనం రైతుల చేత అభివృద్ధి పరిచి మిగతా రైతులకు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ప్రస్తుతం వరి పంట చిరు పొట్ట దశ నుండి గింజ పాలు పోసుకునే దశలో ఉందని ఈ దశలో మోతాదుకు మించి యూరియా వాడకూడదని మోదాదు మించి యూరియా వాడడం వల్ల చీరపీడలు ఎక్కువగా సోకి పంట దిగుబడి పై తీవ్ర ప్రభావం ఉండే అవకాశం ఉందని రైతులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయి కృష్ణ తో పాటుగా రైతులు పాల్గొన్నారు

# కుస్నూర్ కూలిన బ్రిడ్జిని సొంత డబ్బులతో మరమ్మతులు చేపట్టిన గ్రామస్తులు

రాయికోడ్, సూర్య మేజర్



మండలంలోని కుస్నూర్ గ్రామ శివారులోని గల గుర్మిళ్ళ వాగు బ్రిడ్జి అకాల వర్షాల కారణంగా పూర్తిగా ధ్వంసం కావడంతో గ్రామ ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు పలుమార్లు అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్న ఫలితం లేకపోయింది అందుచేత గ్రామస్తులు సొంత డబ్బులతో సిమెంట్ కంకరతో రోలింగ్ చేసి మరమ్మతులు మంగళవారం నాడు చేయడం జరిగింది ఇటీవల వాగులో ఒక వ్యక్తి కొట్టుకుపోయి చనిపోవడంతో గ్రామస్తులు కలత చెంది ఈ యొక్క బ్రిడ్జి మరమ్మతులు చేపట్టినారు ఈయొక్క కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సతీష్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒగ్గు శ్రీనివాస్, రాజశేఖర్ గౌడ్, మరియు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు

# భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించాలి కార్మికుల డిమాండ్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని పాంపాడ్ మిషన్ భగీరథ లో పని చేస్తున్న కార్మికులకు గత 5 నెలలుగా జీతాలు లేవు,నెల,నెల జీతాలు రాక వహనలో పెట్రోల్ పోయడానికి కూడా డబ్బులు లేక నాన అవస్థలు పడుతున్నారు.మంగళవారం నాడు పాంపాడ్ మిషన్ భగీరథ ప్రాజెక్టు ను మిషన్ భగీరథ ఈఎన్సి అధికారులు తనిఖీలు చేశారు. తనిఖీలో ప్రాజెక్టు లోని బెడ్లను,నీటిని సరఫరా చేసే పరికరాలను పరిశీలించారు.అనంతరం భగీరథ కార్మికులు పెండింగ్ వేతనాలు చెల్లించండి అని ఈసి కి వినతి పత్రం అందిచ్చారు. ఈయొక్క కార్యక్రమంలో కార్మికులు మల్లేష్,సిద్దాన్న,సిద్దు,రమేష్,నింగాన్న, రవి,శివాజీ తదితరులు ఉన్నారు.



# ప్రజలకు అందుబాటులో ఉన్న కాంగ్రెస్ గవర్నమెంట్ :

కొల్చారం మేజర్ న్యూస్ .



. కొల్చారం మండలం గ్రామాల్లో పర్యటించి సిఎంఎర్ చెక్కులు మరియు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ప్రజలకు అందుబాటులో ఉన్న ఒకే ఒక గవర్నమెంట్ కాంగ్రెస్ గవర్నమెంట్ అని తెలియజేసిన ఆవుల రాజి రెడ్డి కొల్చారం మండల కేంద్రంలో బాబా ఫంక్షన్ హాల్ లో మండలానికి మంజూరైన సిఎంఆర్ చెక్కుల పంపిణీ చేశారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ అందించడం జరుగుతుంది. కొల్చారం మండల కేంద్రంలో గల బాబా ఫంక్షన్ హాల్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు కొల్చారం గ్రామానికి సంబంధించిన నాలుగు అంగన్వాడి పరిధిలోగల గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్టును ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది.ఎనగండ్ల గ్రామానికి చెందిన అక్కడి గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్టును అందించి సిఎన్ఆర్ చెక్కులు పంపిన చేసి రోడ్డు ప్రమాదంలో మరణించిన కోరబోయిన శ్రీశైలంగ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరుగుతుంది. రంగంపేట గ్రామంలో గల 4 అంగన్వాడి సెంటర్లలో గర్భిణీ స్త్రీలకి న్యూట్రిషన్ కిట్లను అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ సీనియర్ నాయకులు యల్లు గారి శ్రీనివాస్ రెడ్డి కొల్చారం మండలం గౌడ సంఘం అధ్యక్షులు సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్ (గజిని) కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్వర్ రెడ్డి గోవర్ధన్ మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి అల్లు మల్లారెడ్డి శేఖర్ రెడ్డి రూప్లా నాయక్ హంసన్పల్లితాజా మాజీ సర్పంచ్ మన్నే శీను మైనార్టీ సెల్ అధ్యక్షుడు అక్రమ్ ఆశన్న గారి శ్రీశైలం ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పోషకాహారం పై, పిల్లలు గర్బిణీలకు అవగాహన...

టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్.



మండల పరిధిలో ఉన్న బొడ్మాట్ పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ మాసం సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పోషక పదార్థాలను ప్రదర్శించారు. అనంతరం ఐసీడీఎస్ సీడీపీఓ పద్మలత మాట్లాడుతూ.. పోషకాహారంపై చిన్నారులు, గర్భిణి స్త్రీలకు లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ మునగ ఆకులు విటమిన్లు, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తూ 340 రకాల ఆరోగ్యసమస్య లకు పరిష్కారం కలదని దాని ఉపయోగాలను తెలియజేశారు. . అనంతరం సూపర్వైజర్ కలాలి కృష్ణవేణి మాట్లాడుతూ పోషణ మాసం నెల రోజుల పాటు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులు, బాలింతలు, గర్భిణీల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు, ఆరోగ్యవంతంగా ఉండడం కోసం తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దీపిక, లక్ష్మి, ఎ న్ ఎం లు జయప్రద సావిత్రి, అంగన్వాడి హెల్పర్లు గడ్డం అమల, దుర్గరాణి,గడ్డం స్వప్న, గడ్డం శ్రీలత, నవనీత, అసిఫా, శ్రీరీష, కంకర,క్యాసారం సంతు గర్భిణీ స్త్రీలు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో అంగన్వాడీల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్



సదాశివపేట మండలం ఆత్మకూరులో ఐసిడిఎస్ సదాశివపేట వారి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో బతుకమ్మ సంబరాలు జరిపారు అలాగే పోషణ మాసం సందర్భంగా ఆరోగ్యవంతమైన జీవితాన్ని అలవర్చుకోవాలని చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించాలని జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ శ్రీ హర్షిత కల్పన పల్లవి యాదగిరి ప్రాజెక్టు సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు





**పటాన్ చెరు మేజర్ న్యూస్....**

తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసంలో ఘనంగా జరుపుకుంటామని శ్రీ వరసిద్ధి వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ప్యాట నవీన్ చారి అన్నారు పటాన్ చెరు మండలం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని. సిటిజన్ కాలనీ లో శ్రీ వరసిద్ధి వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో బతుకమ్మ వరాలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ప్యాట నవీన్ చారి మాట్లాడుతూ ఇది మహిళల పండుగగా, ఆడబిడ్డల అల్లరి, పాటలు, నృత్యాలతో నిండిన సాంప్రదాయ ఉత్సవంగా ఉంటుంది. అని అన్నారు బతుకమ్మ అంటే పూలతో చేసిన అద్భుత అలంకరణ. వివిధ రకాల పూలను (గున్నే పువ్వు, తంగేడు, బంతి, మర్రి చెట్టు ఆకులు మొదలైనవి) వరుసలుగా పేర్చి శంకువులా తయారు చేస్తారు. అని బతుకమ్మను ఇంటి ఆవరణలో లేదా ఊరంతా మహిళలు వలయంగా కూర్చొని పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఆడుకుంటారు. అని అన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాచర్ల అనిల్ మేరు మాట్లాడుతూ ప్రతి రోజు ప్రత్యేకతతో ప్రారంభమయ్యే ఈ ఉత్సవం తొమ్మిది రోజుల పాటు జరుగుతుంది. చివరి రోజు సద్దుల బతుకమ్మగా జరుపుకుంటారు.ఆ రోజు బతుకమ్మను పల్లె చెరువులు, వాగులు లేదా నదుల్లో నిమజ్జనం చేస్తారు. సలహాదారులు రాచర్ల రాజు మేరు, బూడిదిపాడు మల్లేష్ లు మాట్లాడుతూ మన సంస్కృతి ప్రాధాన్యం బతుకమ్మ పండుగ అని బతుకమ్మ పండుగలో పూలతోపాటు ప్రకృతికి, తల్లి భూమికి గౌరవం చూపిస్తారు.స్త్రీ శక్తిని, ఆడబిడ్డల ఆనందాన్ని, కుటుంబ క్షేమాన్ని ఈ పండుగ ప్రతిబింబిస్తుంది. అని అన్నారు. కోశాధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ మహిళలు కట్టుబట్టలు, పట్టు చీరలు ధరించి సంప్రదాయ వంటకాలు (సద్దులు, పులిహోర, పెరుగు అన్నం మొదలైనవి) తయారు చేస్తారు. అని అన్నారు.బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదు, మహిళల ఐక్యతకు, ప్రకృతితో మన అనుబంధానికి ప్రతీక. పాటలు, నృత్యాలతో గ్రామీణ వాతావరణంలో ఉల్లాసంగా జరిగే ఈ వేడుక తెలంగాణ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించింది అని అన్నారు ఈ కార్యక్రమంలో  కార్యవర్గ సభ్యులు. రాయి పల్లి రమేష్ సురేష్, రాజేష్, సందీప్, శ్రావణ్, రవి రెడ్డి, నరేష్,సీలంకోటీ ఆనంద్, సునీల్ చారి, బుపిన్, చండీశ్వర్ రాచర్ల ఆకాష్ దితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు వెంటనే మరమ్మతు చేయాలి: జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య .

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..**

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులకు షార్ట్ టెండర్లు పిలిచి వెంటనే  వేగంగా పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య  అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లాలోని మున్సిపల్ ,పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతుల కోసం ఎస్డిఆర్ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.ఐదు కోట్లు మంజూరైనట్లు కలెక్టర్ తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తు పనులు నెల రోజులలో పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.  అన్ని మున్సిపల్ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు ,పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రోడ్లు , మరమ్మత్తులకు అవసరమైన ప్రతిపాదన వెంటనే పంపించి ఆమోదం పొంది షార్ట్ టెండర్లు పిలిచి నెల రోజుల్లో రోడ్డు మరమత్తులు పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సిపిఓ బాల శౌరి, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ,మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.




## సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులు వేగంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య .

**విద్యా ,వైద్య సౌకర్యాలు మెరుగు కు సి ఎస్ ఆర్ నిధులు.**

**జిల్లాలోని కంపెనీలు సామాజిక బాధ్యతగా సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేయాలి.**

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**



జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు, సామాజిక బాధ్యత నిధుల తో చేపట్టిన పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సి ఎస్ ఆర్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని పరిశ్రమలు కార్పొరేట్ రెస్పాన్సిబులిటీ ఫండ్ నిధులు ప్రతి పరిశ్రమ సామాజిక బాధ్యత లో భాగంగా రెండు శాతం నిధులు వెంటనే అందించాలన్నారు. పరిశ్రమల శాఖ అధికారులు, అధికారులు సి ఎస్ ఆర్ నిధులు తో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు . ఈ నిధులతో జిల్లాలో విద్యా, వైద్య సౌకర్యాల మెరుగుకు చర్యలు చేపట్టినట్లు జిల్లాలో ప్రజల అవసరాలను ప్రాధాన్యతగా తీసుకొని అవసరమైన అభివృద్ధి పనులు సిఎస్ఆర్ నిధులతో చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం, జిల్లాలోని పరిశ్రమల నుండి సమ్మతి పత్రాలు తీసుకొని వెంటనే పనుల అమలు కోసం అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.తక్షణ జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో జడ్పిహెచ్ఎస్ తోగర్ పల్లి లో తరగతిగదుల నిర్మాణం పడదు మునిపల్లి ఎంపీడీవో కార్యాలయం నిర్మాణం అంబేద్కర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ హత్నూర లో అవసరమైన పరికరాల ను సమకూర్చడం , సంగారెడ్డి లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో క్రీడా పరికరాలు సమకూర్చడం  వంటి పనులు వేగంగా  అధికారులు చర్యలు  చేపట్టాలని  కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిఎస్ఆర్ నిధులతో చేపట్టే పనుల విషయంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ పరిశ్రమలకు ఇంజనీరింగ్ అధికారులకు విద్య వైద్య ఆరోగ్యశాఖల అధికారులకు మధ్య సమన్వయం ఏర్పరిచి పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , జి ఎం డి ఐ సి  తుల్జానాయక్ , సి పి ఓ బాలశౌరి , డి ఈ ఓ వెంకటేశ్వర్లు ,బి సి సంక్షేమాధికారి  జగదీష్ ,జిల్లా వైద్యాధికారిణి  నాగనిర్మల , ఈ ఈ  టి ఎస్ ఈ డెబ్ల్యూ ఐ డి సి  శ్రీనివాస్ రెడ్డి , పి ఆర్  ఇంజనీరింగ్ అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు .